## కుప్పంలో కొండచిలువల సంచారం.. ఆందోళనలో జనం



కుప్పం, ఆగస్టు 20 ప్రభాతవార్త

కుప్పం పట్టణం 17వ వార్డు తపాలరాజు వీధి ప్రాంతంలో పట్టపగలే కొండ చిలువలు సంచరిస్తున్నాయి. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం స్థానిక రైల్వే క్వార్టర్స్ కాంపౌండ్ గోడ పక్కన ఉన్న కాలువలో ఇలా ఓ కొండ చిలువ హల్‌చల్ చేస్తూ కన్పించినట్లు స్థానికులు వాపోయారు. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో కొండచిలువలు విపరీతంగా తిరుగుతున్నాయి. ఓ నెల రోజుల క్రితం ఇలాగే పట్టపగలే ఓ కొండ చిలువ రోడ్డుపై వచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలనుంచి ఇలా జనావాసాల్లోకి కొండ చిలువలు వస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తపాలరాజు వీధి ప్రాంతంలో పాముల బెడద తప్పించాలని ప్రజలు కోరుతున్నారు.




## ఆటోబోల్తా

### ముగ్గురికి తీవ్రగాయాలు ...

నాయుడుపేట రూరల్ ఆగస్టు 20 ప్రభాతవార్త ;

నాయుడుపేట మండలంలోని చలివేంద్ర సమీపంలో ఆటోబోల్తాపడి ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. సేకరించిన సమాచ్చారం మెరకు వివరాలిలా ఉన్నాయి. ఆటో ప్రయాణికులతో నాయుడుపేట నుండి మేనకూరుకు వెళ్లుతుండగా మార్గమద్యలో చలివేంధ్రం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ప్రమాధవశాత్తు ఆటోబోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న చెంగయ్య, రాంబాబు, రజిని తీవ్రంగా గాయపడ్డారు. స్థానికలు గుర్తించి క్షతగాత్రులను 108సహాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరళించారు. పోలీసులు కేసుమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రునిపై దిగడమే తరువాయి







### చంద్రయాన్ 3 చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ సక్సెస్

### ఇక 25 కి.మీ. దూరం ప్రయాణమే

### అటు రష్యా లూనా - 25 విఫలం.. ఇటు ఇస్రో చంద్రయాన్ 3 వడివడిగా..

శ్రీహరికోట (తడ), ఆగస్టు 20, ప్రభాతవార్త

అంతరిక్ష పరిశోధనలో చంద్రుని దక్షిణ దృవం పై భారత జెండా ఎగరవేయడానికి మరి కొన్ని గంటలే మిగిలింది. జాబిల్లికి 25కి.మీ దూరంలో మన చంద్రయాన్ 3 ప్రవేశించింది. ఒక వైపు అగ్రరాజ్యం రష్యా ప్రయోగించిన లూనా - 25 చంద్రుని దక్షిణ ధృవం పై దిగక ముందే వైఫల్యం చెందిందన్న వార్తలు వస్తున్నాయి. మరోవైపు చంద్రయాన్ 3లో చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతం అయినట్లు ఇస్రో ప్రకటించింది. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ ద్వారా చంద్ర కక్ష్య నుండి చంద్రునికి దగ్గరగా కేవలం 25 కి.మీ దూరం చంద్రునికి దూరంగా 134కి.మీ కక్ష్యలో ప్రవేశపెట్టారు. దీనితో ఈ నెల 23న సాయంత్రం 5:47 గంటలకు చంద్రయాన్ 3 చంద్రుని దక్షిణ ధృవం పై సాఫ్ట్ లాండింగ్‌కు మార్గం ఏర్పడింది. రష్యా ప్రయోగించిన ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధృవం పై కి తక్కువ రోజుల్లోనే దిగుతుంది అని అక్కడ పరిశోధనలు తొలిసారిగా చేసిన దేశంగా రష్యా నిలుస్తుంది అని ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు భావించారు. అయితే లూనా వైఫల్యం చంద్రయాన్ 3 ఆఖరి ఘట్టం చేరుకోవడం కారణంగా ఇక దక్షిణ ధృవం పై చంద్రయాన్ 3 సాఫ్ట్ లాండింగ్ జరిగితే ఆ రికార్డు మనకే దక్కుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు, 140 కోట్ల మంది భారతీయులు గట్టిగా నమ్ముతున్నారు.

### విద్యుత్ షాక్‌తో

## ఏనుగు మృతి



పలమనేరు, బైరెడ్డిపల్లె, ఆగస్టు 20, ప్రభాతవార్త:

విద్యుత్ షాక్‌తో ఓ ఏనుగు మృతి చెందిన సంఘటన పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లె మండలంలో చోటుచేసుకుంది. బైరెడ్డిపల్లె మండలంలోని నెల్లిపట్ల అటవీ బీట్ నల్లగుట్ల పల్లెలో ఓ రైతు పొలంలో శనివారం రాత్రి ఏను గుల గుంపు సంచరిస్తూ పొలంలో ఉన్న ఓ విద్యుత్ స్థంబాన్ని ఓ ఏనుగు తాకడంతో విద్యుత్ తీగలు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన ఏనుగుకు పంచనామా నిర్వహించారు. ఈ సంఘటనపై ఎఫ్ఆర్ఓ శివయ్య మాట్లాడుతూ నల్లగుట్లపల్లెకు చెందిన రంగప్ప నాయుడు మల్బరీ తోటలో శనివారం రాత్రి 14 ఏనుగులు గుంపు రావడం జరిగిందని, అందులో ఓ ఏనుగు విద్యుత్ స్థంభాన్ని ఢీకొందని దీంతో విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిందని తెలిపారు. రైతుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని తిరుపతి నుండి వైద్య సిబ్బందితో పంచనామా నిర్వహించి మృతి చెందిన ఏనుగును అటవీ ప్రాంతంలో దహనం చేయడం జరిగిందని తెలిపారు. తరచూ కర్నాటక, తమిళనాడు అటవీ ప్రాంతాల నుండి ఏనుగులు మన ప్రాంతాలకు అధికంగా వస్తున్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు ఏనుగుల కదలికలను గమనిస్తున్నామని, ఏనుగులు పంట పొలాలపైకి రాకుండా ఇప్పటికే పలు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

### 28న ముఖ్యమంత్రి నగరి పర్యటన

## ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో మంత్రి పెద్దిరెడ్డి



స్థలసభా పరిశీలిస్తున్న మంత్రులు పెద్దిరెడ్డి, రోజా, నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ తదితరులు

నగరి, ఆగస్టు 20 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 28న నగరి పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ గనులు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరి మున్సిపల్‌కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రి రోజా, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్యేలు ఆదిమూలం, ఎం.ఎస్.బాబు, జేసీ పి.శ్రీనివాసులు, డీఆర్ఓఎన్ రాజశేఖర్‌లతో కలసి ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు కృషితో చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనలను రాష్ట్ర స్థాయిలోనే బాగా నిర్వహించడం జరిగిందని, ఈ నెల 28న నగరిలో జగనన్న విద్యా దీవెన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సందర్భంగా అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతంగా నిర్వహించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. అంతకు ముందు నగరి పర్యటనలో ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభ, రోడ్‌షో, ముఖ్యమంత్రి అరైవల్, డిపార్చర్‌లకు సంబంధించి హెలిప్యాడ్ గ్రౌండ్స్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పనులను, మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి చిన్న పొరపాటు లేకుండా అధికారులు జాగ్రత్తగా ఎవ్వరికి కేటాయించిన పనులను వారు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో ప్రభాకర్‌రెడ్డి, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు, తులసి, రాధమ్మ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ ఆర్‌డబ్ల్యుఎస్, ఏపీ ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈలు చంద్రశేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వరరావు, శంకర్‌బాబు, కృష్ణారెడ్డి, డీఈవో విజయేంద్రరావు, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటరమణారెడ్డి, ఆర్టీసీ జితేంద్రనాథ్‌రెడ్డి, డీపీఈవో లక్ష్మి, పౌర సరఫరాల శాఖ డీఎం మోహన్‌బాబు, డియల్ డీవో రవికుమార్, నగరి ఆర్డీవోలు సృజన, డ్వామా ఏపీడీ ఉమాదేవి, నగరి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గంగమ్మజాతరకు సర్వం సిద్ధం

### 117 జీవోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

4లో

## సత్యవేడులో వరుస ఛోరీలు

### ఆందోళనకు గురౌతున్న ప్రజలు

సత్యవేడు, ఆగస్టు 20, ప్రభాతవార్త:

సత్యవేడు మేజర్ పంచాయితీలో గత నాలుగునెలల వ్యవధిలో వరుస ఛోరీలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ ఒక పోలీస్ స్టేషన్, ఒక పోలీస్ సర్కిల్ కార్యాలయం ఉన్నాయి. అందులో ఇద్దరు ఎస్ఐ లు, ఒక సిఐ విధులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నత పోలీస్ అధికారులు నేతృత్వంలో నేర నిరోధక సమీక్షలు నిర్వహించి పలు సూచనలు అందిస్తున్నారు. అయితే గత నాలుగు నెలలకు ముందు సత్యవేడు పోలీస్ స్టేషన్ కు ప్రక్కన ఉన్న ఇంట్లో, సమీప దూరంలోని మూడు నివాస గృహాల్లో దుండగులు ఛోరీలకు పాల్పడ్డారు. ఇంటి తలుపులు, బీరువాలను పగులగొట్టి నగదు, బంగారం ను దుండగులు దోచుకుపోయారు. తాజాగా మదనంబేడులోని నీరువాయి అంకయ్య కుమారుడు ఉపమాతి ఇంట్లో బీరువాను పగులగొట్టి 64గ్రా॥ బంగారంను దుండగులు ఛోరీకి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి కేసు నమోదు ధర్యాప్తు చేస్తుండగా, చాలా వరకు ఛోరీ ఘటనల్లో భాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసేందుకు పోలీసులు నిరాకరిస్తున్నట్లు సమాఛారం. ఈప్రాంతం తమిళనాడు రాష్ట్రానికి కూతవేటు దూరంలో ఉండటంతో, వరుస ఛోరీలు జరగుతుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కాగా సత్యవేడు మండల కేంద్రంలో ఛోరీల నియంత్రణకు, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ రవాణాలు, తదితర సమస్యలపై పరిష్కార చర్యలును పోలీస్ అధికారులు వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.




సత్యవేడు పోలీస్ స్టేషన్ వెనుక ఓ ఇంట్లో ఛోరీ జరిగిన దృశ్యం (ఫైల్‌ఫోటో)

## గుడిమల్లంలో కళ్యాణోత్సవం



ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్) ఆగస్టు 20 ప్రభాతవార్త

దేవాదయాశాఖ చేపట్టిన హిందుత్వ పరిరక్షణ, పురాణాలు, ఇతిహాసాలపై అవగాహన కల్పించుటకు చేపట్టిన మాసోత్సవాల్లో భాగంగా ఆయా దేవాలయాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అక్కడ నిర్వహించే పూజలు, అభిషేకాలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించుటకు గ్రామ గ్రామాలకు జిల్లా అంతట ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరుని ప్రచార రథాన్ని గ్రామాలకు పంపి అక్కడ పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రచార రథం ప్రముఖ శైవ క్షేత్రమైన గుడిమల్లాంకు ప్రచార రథం వచ్చింది. అక్కడి ప్రజలు రథానికి బ్రహ్మరథం పట్టారు. ఘనస్వాగతం పలికారు. గ్రామ మంతా నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు ముస్తాబు చేసారు. ఆలయానికి సమీపంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కెయస్ రామారావు హాజరయ్యారు. గ్రామానికి చెందిన భక్తులు, అతిధులు ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

### 22వ తేది నుంచి

## జిల్లాలో మొబైల్ ఆధార్ క్యాంపులు

### జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఈ నెల 22వ తేది నుంచి 25వ తేది వరకు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌కే వెంకటరమణా రెడ్డి ఆదివారం తెలిపారు. ఆధార్‌క్యాంపు నందు పొందగల సేవలు ఏవంటే నూతనంగా ఆధార్ కార్డు నమోదు, 5 సంవత్సరాలు, 15 సంవత్సరాలు దాటిన బాలబాలికలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తి ఉచితంగా పొందవచ్చునన్నారు ఆధార్ కార్డు ప్రింట్ కొరకు రూ. 30, ఇంటి చిరునామా మార్పు కొరకు రూ. 50, ఇంటి చిరునామాతో పాటు బయోమెట్రిక్ అప్డేట్ కొరకు రూ. 100 రుసుము చెల్లించాల్సి ఉంటుందని, మరి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2010 నుండి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకుని, తర్వాత ఒక్కసారి కూడా అప్డేట్ చేసుకుని వారు ఏదైనా రుజువు సమర్పించి తమ ఆధార్ కార్డునుఅప్డేట్ చేసుకోవాలని, దీని కొరకు రూ. 50 రుసుము చెల్లించవలెనని వారు తెలిపారు. తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు గ్రామ, వార్డు సచివాలయం ద్వారా 252755 ఆధార్ సేవలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. అందువల్ల తిరుపతి జిల్లాలోని ప్రజలందరూ ఆధార్‌క్యాంపులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు.

### ద్రవిడ వర్సిటీ సమస్యలపై

## విచారణకు త్రీమెన్ కమిటీ

### ఈనెల 23,24 తేదీల్లో క్షేత్రస్థాయి పరిశీలన.. ప్రభుత్వానికి నివేదిక



కుప్పం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ద్రవిడ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, భాషల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాలతో ఆచార్య ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని విచారణకోసం నియమించారు. ఈ త్రీమెన్ కమిటీ ఈనెల 23వతేది కుప్పం ద్రవిడ వర్సిటీకి చేరుకోనుంది. రెండు రోజుల పాటు వర్సిటీపై పూర్తి అధ్యయనం చేసి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. ప్రధానంగా వర్సిటీ ఏర్పాటు లక్ష్యాలు, వర్సిటీలో నిర్వహిస్తున్న కోర్సులు, విద్యార్థుల సంఖ్య, వర్సిటీలో ఉన్న ఉద్యోగుల సమస్యలు, వర్సిటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వం నుంచి వర్సిటీకి ఎలాంటి సాయం అందాలనే అంశాలపై ఈ త్రీమెన్ కమిటీ క్షేత్రస్థాయిలో విచారించి నివేదిక రూపొందించనుంది. ఈ విషయంగా ద్రవిడ వర్సిటీ రిజిస్ట్రార్ డా॥ ఎకె వేణుగోపాల్‌రెడ్డిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఉన్నత విద్యామండలి నియమించిన విచారణ కమిటీ రెండు రోజులపాటు వర్సిటీలో విచారణ చేపట్టి అభిప్రాయాలుసేకరించి పూర్తి వివరాలు తెలుసుకుంటుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని అంశాలపై నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

## నిర్మాణానికి ఏళ్ళు: ప్రారంభోత్సవం ఎప్పుడో?

### సంబంధం, సమన్వయం లేని శాఖలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరునికి భక్తులు సమర్పిస్తున్న కానుకలు సద్వినియోగం చేయటంలో దేవస్తానం ప్రదర్శిస్తున్న వైఖరి హాస్యాస్పదంగా మారుతుంది. ఆలయంలో శాఖల మధ్య సమన్వయం కొరవడింది. ఏదైనా అంశానికి సంబంధించి మీడియా వివరణ కోరినపుడు ఒక్కొక్క శాఖ ఒక్కొక్క విధంగా సమాధానం చెబుతుంది. శాఖల మధ్య సంబంధం లేదు. సమన్వయం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయం నాల్గవ గేటు సమీపంలో రెండు గదులను నిర్మించారు. కానీ మూడు నెలలకు పైగా నిర్మాణం పూర్తి చేసి తాళాలు వేసి ఉన్నారు.

**ఎటిఎంల కోసం భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. వారి సౌకర్యార్థం ప్రస్తుతం లడ్డు కౌంటర్ స్థలంలో ఆంధ్రబ్యాంకు ఎటిఎం ఉండేది. కానీ రెండు సంవత్సరాల క్రితం దానిని మూసివేసారు. ఇక చుట్టుపక్కల సుమారు కిలో మీటర్ వరకు ఎలాంటి ఎటిఎంల్లేవు. ప్రస్తుత కాల పరిస్థితి దృష్ట్యా భక్తులు నగదు తీసుకు రావటం లేదు. ఈ దుస్థితిని గుర్తించిన దేవస్థానం కొత్త ఎటిఎం లను ఏర్పాటు చేయటానికి యూనియన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడాలు దరఖాస్తు చేసుకున్నారు. వారి అభ్యర్థన మేరకు లక్షలు వెచ్చించి దేవస్థానం గదులు నిర్మించారు. నెలలు గడుస్తున్నా ప్రారంభించలేదు.

**విచ్చల విడిగా నగదు వ్యాపారం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల అవసరాలను గుర్తించిన కొందరు ఇదో వ్యాపారంగా మార్చుకున్నారు. నూటికి రూ.వందకు పది వసూలు చేసుకుంటున్నారు. ఎటిఎంలు లేనందువల్ల భక్తులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారింది. కాసుల్లేక కనీసం టీ నీళ్ళు తాగటానికి కూడా వీలు లేక తిప్పలు పడుతున్నారు.

**సమన్వయం లేని సమాధానాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన అస్తవ్యస్తం అనటానికి పలు కారణాలుంటున్నాయి. ఎటిఎం ఏర్పాటుకు గదులు నిర్మించి మూడు నెలలు దాటుతున్నా ఎందుకు ఓపెన్ చేయలేదని ఇఇ నూ కారత్నంను ప్రశ్నించగా తనకు సమాచారం లేదంటున్నారు. ఎఇఇని అడిగితే ఆ సెక్షన్ నాది కాదంటున్నారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు లీగల్ సెక్షన్ అంటుండగా ఆయన డిసిబిలో గతంలో నడిచింది. నేను నాలుగు నెలలు లేదు. వేరేవారు చూసారు. ప్రస్తుతం నేను వచ్చాను పరిశీలిస్తున్నాను. సంబంధిత బ్యాంకర్లకు నోటీసులుజారి చేసాము. వాళ్ళు సమాధానం చెప్పిన తరువాత చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. మరి ఇక్కడకు వచ్చే సామాన్య భక్తుల పరిస్థితి ఏమిటని చర్చించుకుంటున్నారు.



